మహనీయులు చూపిన బాటలో నడవాలి

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)
- నూతక్కిలో నెహ్రూ విగ్రహావిష్కరణ


నెహ్రూ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

మంగళగిరి: మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని వారి బాటలో నడవాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని నూతక్కిలో ఏర్పాటు చేసిన చాచా నెహ్రూ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి మాజీ సర్పంచి భీమిరెడ్డి సాంబిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జాతికి అందించిన సేవలను కొనియాడారు. జీవితకాలమంతా బాలలు, యువకులతో చాచా నెహ్రూకు ఎంతో ఆసక్తి, అభిరుచి ఉండేవని, వారి సంక్షేమానికి, విద్యావ్యాప్తికి ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భారత తొలి ప్రధానిగా నెహ్రూ ప్రగతిశీల సామాజిక విధానాలను అమలు చేశారని, బాలలకు, యువకులకు సమర్థ ప్రతిభా నైపుణ్యత గల విద్యను అందించాలని కోరుకున్నారని గుర్తు చేశారు. అందుకోసం ప్రపంచ స్థాయి విద్యా సంస్థలైన అఖిల భారత వైద్య సేవల సంస్థ, భారతీయ సాంకేతిక సంస్థలు(ఐఐటీలు), భారతీయ నిర్వహణ సంస్థలు (ఐఐఎం)లు స్థాపించడంతో పాటు పంచవర్ష ప్రణాళికలను అమలు చేసి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. తొలుత రామాలయం సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎస్‌ఈ శ్రీనివాసరెడ్డి, డీఈ కృష్ణారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ మునగాల భాగ్యలక్ష్మి, వైఎస్సార్ సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, రూరల్ జేసీఎస్ కన్వీనర్ అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగనే ముఖ్యమంత్రి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే, పక్కన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు


కంఠంరాజు కొండూరులో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సంతోషరూపవాణి

మంగళగిరి: మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని రామచంద్రాపురంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధి నూతక్కి, రామచంద్రాపురం ప్రజల కోసమే సీఎం వైఎస్ జగన్ రూ.29 కోట్ల నిధులను కేటాయించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో పేదలకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని, అందుకే వైఎస్ జగన్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారన్నారు. సీఎం జగన్ ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చారని చెప్పారు. టీడీపీ మాత్రం ప్రజల మనస్సులను దోచుకోకుండా ప్రభుత్వంపై బురదజల్లే పనిలో నిమగ్నమై ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉన్నారని, వారికి అవసరమైన సంక్షేమ పథకాలు ఇప్పటికే అందాయని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరో మారు సీఎం కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నిర్మల్‌కుమార్, డీఈ కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, సొసైటీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రూరల్ జేసీఎస్ కన్వీనర్ అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఘనత వైఎస్ జగన్‌దే..

తాడేపల్లిరూరల్: సంక్షేమ పథకాలను అమలు ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ పేర్కొన్నారు. దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజీ, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వి.రజనీకాంత్, కె.క్రాంతికుమార్, పి.ధర్మరత్నం, షేక్ జానీ బాషా, వి.సుబ్బారావు, కె.కర్ప్యూరావు, సర్పంచి ఉన్నం ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయి నుంచే పుస్తక పఠనం అలవాటు చేయాలి

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం


మంగళగిరి శాఖా గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఫిరంగిపురం ఎంఈఓలు మహబూబ్‌సుభానీ, రవికాంత్

మంగళగిరి: చిన్నతనం నుంచే గ్రంథాలయాలలో పుస్తక పఠనం ద్వారా విజ్ఞాన ఆర్జించవచ్చని రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీ ఆర్‌ఓపీ కె.నాగరాజు అన్నారు. నగరంలోని మంగళగిరి శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. తొలుత బాలల దినోత్సవం సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీకే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రత్నబాబు మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవడంతో పాటు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం పుస్తక పఠనంపై నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీవర్స్ కాలనీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, గ్రంథాలయ అధికారి ఆరోగ్యం పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో..

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని గాలిబాలి శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ప్రారంభించారు. తొలి రోజు నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంఈఓలు మహబూబ్ సుభానీ, రవికాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి నెహ్రూచేసిన సేవలను కొనియాడారు. పుస్తకప్రదర్శనను తిలకించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఇంచార్జి పి.జేమ్స్, పోతురాజు, డి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

తాడికొండ: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తాడికొండ, తుళ్లూరు శాఖ గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడికొండలో గ్రామ సర్పంచి తోకల సరోజినీ, తుళ్ళూరులో తాహసీల్దార్ కల్యాణి నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రంథాలయాధికారులు టి.గిరిధర్ కుమార్, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

తాడేపల్లిరూరల్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ యూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు టి. నాగేశ్వరరావు హాజరయ్యారు. తొలుత బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్స్ విభాగంలో స్వచ్ఛ భారత్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు, విద్యార్థిపై మాదక ద్రవ్యాల ప్రభావం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.దుర్గాభవాని, భగవాన్ స్కూల్ ఉపాధ్యాయరాలు డి.జ్యోత్స్న కుమారి, పాల్గొన్నారు.

పాఠశాలకు మ్యూజికల్ సిస్టమ్ బహూకరణ


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళుర్పిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

తాడేపల్లిరూరల్: కార్పొరేషన్ పరిధిలోని పెనుమాక వందేమాతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచంద్రశేఖరరావు, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ పెనుమాక వందేమాతరం పాఠశాలలో 1993–94 బ్యాచ్ విద్యార్థులు రూ.80 వేలు విలువ చేసే మ్యూజికల్ సిస్టమ్‌కు అందజేశారని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, వక్తృత్వ, వ్యాసరచన, డ్రాయింగ్, పాటలు, డ్యాన్స్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి పూర్వ విద్యార్థినీ విద్యార్థుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు బి.రమేష్, ఎస్.హరికృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు మేకా దామేశ్వరరెడ్డి, బండి సుమంత్ రెడ్డి, నాగేశ్వరరావు, సురేష్,పిచ్చేశ్వరరావు, అంజిరెడ్డి, పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ షేక్ మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాల లబ్ధి

ఫిరంగిపురం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయం -3 పరిధిలో అభివృద్ధిని తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతిగ్రామంలో సచివాలయ వ్యవస్థను నెలకొల్పి అర్హులకు పథకాలు అందేలా చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి మేడా బాబు, ఉపసర్పంచి వై.రమాదేవి, పి.జేమ్స్ ఇన్నయ్య, వీరయ్య, వై.యల్లారెడ్డి, ఈఓపీఆర్డీ నిర్మలా లక్ష్మీకుమారి, కార్యదర్శి కె.విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు.

పాములపాడు సందర్శన

పాములపాడు(తాడికొండ): గ్రామాన్ని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు మంగళవారం సందర్శించారు. గ్రామ సర్పంచి, గ్రామంలో రీడింగ్ రూమ్‌గా ఉన్న సెంటర్‌ను గ్రంథాలయంగా మార్చాలని గతంలో విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన బుక్ డిపాజిట్ సెంటర్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనల మేరకు గ్రంథాలయ వ్యవస్థను చేరువ చేసేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బిక్కి శివరామకృష్ణ, వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగం నాయకులు పరుచూరి నారాయణ, పంచాయతీ సభ్యులు సుశీల, కార్యదర్శి రామారావు, జోసఫ్ పాల్గొన్నారు.

పెనుమాకలో అభివృద్ధి పనుల పరిశీలన

తాడేపల్లిరూరల్: నగరపాలక సంస్థ పరిధిలోని పెనుమాకలో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ నిర్మలకుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుమాక ఉండవల్లి రోడ్డు మీద నుంచి కృష్ణాయపాలెం అమరావతి రోడ్డును కలుపుతూ కొత్తరోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. కార్పొరేషన్ ప్రత్యేక నిధుల నుంచి 50 లక్షలు కేటాయించి సిమెంట్ డ్రైయిన్‌తో పాటు బిటి రోడ్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డి.ఇ. కృష్ణారెడ్డి, ఎ.ఇ. కిషోర్, పార్టీ పెనుమాక అధ్యక్షులు దామేష్‌రెడ్డి, అంజిరెడ్డి, భుజంగరావు, బషీర్, రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు బొక్కా ప్రసన్న(నాని) పాల్గొన్నారు.

వైభవంగా కార్తిక మాస పూజలు

ఫిరంగిపురం: మండలంలోని పలు శివాలయాల్లో మంగళవారం ఉదయం కార్తికమాసాన్ని పురస్కరించుకొని కార్తిక దామోదరుడి దీపాలు వెలిగించారు. వేములూరిపాడులోని జలపాలేశ్వరస్వామి ఆలయం, ఫిరంగిపురంలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, నగరేశ్వరస్వామి ఆలయం, సాయినాథ, వేణుగోపాలస్వామి ఆలయాల వద్ద, తాళ్లూరు, వేమవరం, నుదురుపాడు, తక్కెళ్లపాడు గ్రామాల్లోని శివాలయాల్లో తెల్లవారుజామునే మహిళలు వచ్చి ఉసిరి చెట్లు, రావిచెట్లు వద్ద కార్తిక దీపాలు వెలిగించారు.

స్పోర్ట్స్ దుస్తులు అందజేత


స్పోర్ట్స్ దుస్తులను అందజేస్తున్న కిరణ్‌కుమార్ తదితరులు

తాడేపల్లిరూరల్: కార్పొరేషన్ పరిధిలోని చిర్రావూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో మంగళవారం స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు పరుచూరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ హైస్కూల్‌లో పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, వివిధ క్రీడకల్లో జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే 12 మందికి దుస్తులు అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చంద్ర ఓబులా రెడ్డి, సభ్యులు కాట్రగడ్డ శివన్నారాయణ, రాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)


చేనేత బజార్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు

మంగళగిరి: మంగళగిరి– తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) సూచించారు. కమిషనర్ నిర్మల్‌కుమార్‌తో కలసి అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పనులు నూటికి నూరుశాతం పూర్తి చేసేందుకు తమ వంతు సహకరించాలని ఎమ్మెల్యే ఆర్కే కోరారు. సమావేశంలో నగరపాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఏసీపీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యర్రబాలెంలో పనుల పరిశీలన...

యర్రబాలెం అంబటినగర్, శ్రీనగర్ కాలనీలో చేపట్టిన పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కమిషనర్ నిర్మల్‌కుమార్, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్‌లతో కలసి పరిశీలించారు. అంతర్గత రహదారులకు అనుసంధానంగా సిమెంటు కల్వర్టులు నిర్మించి ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం శ్రీనగర్ కాలనీకి చేరకుని నిర్మాణం పూర్తయిన సిమెంటు రోడ్డును పరిశీలించారు. రోడ్డు ప్రారంభంలోనూ, చివరిలోనూ సిమెంటు కల్వర్టులు నిర్మించాలని అధికారులకు సూచించారు. అదే ప్రాంతంలోని కొందరు స్థానికులు తమకు కూడా సిమెంట్ రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందజేయగా వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నగరంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో తుది దశకు చేరుకున్న చేనేత బజార్‌ను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలసి పరిశీలించారు. వీలైనంత త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, పలగాని కోటేశ్వరరావు, బేతపూడి నర్సయ్య, కిషోర్ పాల్గొన్నారు.

హామీల అమలు ఘనత జగనన్నదే..

ప్రభుత్వ సలహాదారు బ్రహ్మానందరెడ్డి, పార్టీ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్


కంతేరులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న బత్తుల బ్రహ్మానందరెడ్డి, కత్తెర సురేష్ కుమార్

కంతేరు(తాడికొండ): ఎన్నికలలో ఇచ్చిన హామీలను నూటికి నూరుశాతం అమలు చేసి ఓట్లు అడుగుతున్న దమ్మున్న ఏకైక ముఖ్యమంత్రి భారతదేశంలో ఒకే ఒక్కడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని ఏపీ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసి పేదరిక నిర్మూలనకు ముందడుగు వేసినట్లు చెప్పారు. అందుకు కేంద్రం వెల్లడించిన వివిధ నివేదికలే నిదర్శనమన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా ఏపీలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఏపీలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంచేందుకు వైద్య పరీక్షలను నిర్వహించినట్లు వివరించారు. 14 సంవత్సరాల పాలనలో పేదవాడికి చిన్నపాటి సాయం చేయలేని చంద్రబాబు, కార్పొరేట్ వ్యవస్థను పేదవాడి గుండెలపై కుంపటిగా పెట్టి రగిల్చి వారిని ఆర్థికంగా పతనం చేశాడన్నారు. ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకొని అధికారంలోకి వచ్చిన తరువాత అణగదొక్కి తన సామాజిక వర్గానికి దోచిపెట్టిన బాబును ప్రజలు నమ్మడం లేదన్నారు. పొత్తుల ఎత్తుగడలు వేసి అన్ని పార్టీల్లో ఉన్న తన అనునాయులతో పావులు కదిపి ప్యాకేజీలు ఇచ్చి తనకు అనుకూలంగా మాట్లాడించుకుంటుండటం సిగ్గుచేటన్నారు. బాబు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు ఆయనను నమ్మరని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఏపీ ప్రజలు 175/175 సీట్లలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకొని తీరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి బెజ్జం మహేష్ బాబు, ఎంపీటీసీ సభ్యురాలు వలపర్ల కల్పన, పార్టీ మండల అధ్యక్షులు బొర్రా వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు శృంగారపాటి సందీప్, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్ళ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రాయపూడి గ్రామంలో....

రాయపూడి(తాడికొండ): తుళ్లూరు మండలం రాయపూడి గ్రామంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు కొప్పుల శేషగిరిరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బండి ప్రసాద్ పాల్గొని సంక్షేమ బోర్డును ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చినవీరయ్య పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం


విద్యార్థికి ప్రతిభా పురస్కారం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్

తాడికొండ: ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ప్రతిఏటా పురస్కారాలు అందజేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. తాడికొండ ఎస్‌వీవీ ఉన్నత పాఠశాలలో ప్రావీణ్యం కనబరుస్తున్న విద్యార్థులకు రూ.67 వేల విలువ చేసే ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. పాఠశాలలో బాగా చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించేందుకు బాలల దినోత్సవం వేదికగా గోగినేని చారిటబుల్ ట్రస్ట్, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పురస్కారాల ప్రదానం ఆనవాయితీగా వస్తుందని, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించి వారికి చేయూత అందించడం ద్వారా భావితరాలకు వారు మార్గదర్శకులుగా మారతారన్నారు. ఈ సందర్భంగా గతేడాది 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రిటైర్డ్ హెచ్‌ఎం /ాపకార్థం కుమారుడు రాం సుందర్ రూ.15 వేలు అందజేయగా 60 మంది విద్యార్థులకు రూ.67 వేలు విలువ చేసే పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ యర్రా నాగేశ్వరరావు, విశ్రాంత బ్యాంకు మేనేజర్ తుమ్మల తిరుపతిరెడ్డి, విశ్రాంత ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి యెజ్జు హరిప్రసాద్, హెచ్‌ఎం దేవరాజు, ఎన్‌వీ రమణయ్య పాలకవర్గ సభ్యులు త్రిపురనేని మల్లేశ్వరరావు, గోపీచంద్ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం


నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్న చిన్నారులు

మంగళగిరి: భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని శ్రీచైతన్య పాఠశాలలో నిర్వహించిన వేడుకలను ప్రిన్సిపాల్ కుక్కమళ్ల వాసు ప్రారంభించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

సీకే హైస్కూల్‌లో బాలల దినోత్సవం

మంగళగిరి: మంగళగిరి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వై.నాగరాజ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక సీకే హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బార్ అసోసియేషన్ సభ్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. పలువురు న్యాయవాదులు బాలల హక్కులు, బాధ్యతలు, మోటార్ వెహికల్ చట్టం, మైనర్లు వాహనాలు నడపరాదని, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరుతూ పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జొన్నాదుల లెనిన్‌బాబు, న్యాయవాదులు జవ్వాది విజయ్‌కుమార్, ఎస్.రంగనాథ్, కె.స్వరూపరాణి, రజని, టి.రాజ్యలక్ష్మి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తాడేపల్లి రూరల్: కేఎల్‌యూ రోడ్‌లో విద్యుత్ లైన్ల మార్పిడి నిమిత్తం బుధవారం సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ అక్కల సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డేశ్వరం, ఇప్పటం ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

తెల్లదోమ నివారణకు చర్యలు తప్పనిసరి



ఫిరంగిపురం: మిర్చిపంటను ఆశించే తెల్లదోమ నివారణకు తప్పనిసరిగా రైతులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖాధికారి పి.శిరీష అన్నారు. మండలంలోని గొల్లపాలెం మిర్చి పంటను మంగళవారం పరిశీలించారు. పంటను ఆశించిన తెల్లదోమ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. తెల్లదోమ గుడ్ల నుంచి పిల్లలు వచ్చి ఆకులమీద రసాన్ని పీల్చుకొని అనువుగా ఉన్నప్రదేశంలో నివసిస్తాయని చెప్పారు. దీని వల్ల మొక్క బలహీనపడి ఆకుముడత వస్తుందని తెలిపారు. దీని నివారణకు ఎసిటామిప్రిడ్, థయోమిథాక్సామ్, స్పైరోమెసిఫిన్ వంటి పురుగుమందులు మార్చిమార్చి ఉపయోగించాలన్నారు. వాటితో పాటు వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలని సూచించారు. ఆమె వెంట విస్తరణాధికారి సుభాని, సహాయకుడు కిరణ్‌కుమార్, హకీం పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో కారుణ్య నియామకం



మంగళగిరి: కారుణ్య నియామకం కింద నన్నే శ్రీనివాసరావుకు ఉద్యోగ నియామక పత్రాన్ని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ నిర్మల్‌కుమార్‌తో కలసి అందజేశారు. నన్నెం చిన నాగయ్య కార్పొరేషన్ కార్యాలయంలో స్వీపర్‌గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది జనవరి రెండో తేదీన మృతి చెందాడు. దీంతో ఆయన పెద్ద కుమారుడు శ్రీనివాసరావుకు స్వీపర్ పోస్టును కేటాయించారు. కారుణ్య నియామకం ద్వారా తనకు ఉద్యోగ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే ఆర్కేకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హేమమాలిని పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో ఉజ్వల భవిష్యత్



నూతక్కి(మంగళగిరి): ఎన్‌సీసీలో చేరడం వలన విద్యార్థులలో క్రమశిక్షణ అలవాటు కావడంతో పాటు సమాజ సేవలో పాల్గొనే అవకాశం ఉంటుందని సుబేదార్ మేజర్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. నగర పరిధిలోని నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్‌సీసీ కొత్త యూనిట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఎన్‌సీసీలో విద్యార్థులను చేర్చడంలో ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దల సహకారం అభినందనీయమన్నారు. ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఉంటే ఉన్నత చదువులలో 4 శాతం రిజర్వేషన్‌కు అవకాశం ఉందని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజీవ్ రతన్, పీడీ రజనీ నాయక్, గ్రామస్తులు శివారెడ్డి, ప్రసాదరెడ్డి, శివరామిరెడ్డి, బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అపోహలు వీడండి



తెనాలిఅర్బన్: కుష్ఠు వ్యాధిపై అపోహలు వీడాలని మున్సిపల్ ఆరోగ్యాధికారిణి హెలెన్ నిర్మల పేర్కొన్నారు. కుష్ఠు వ్యాధి అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేకపోవడం, రాగి వర్ణం కలిగిన మచ్చలు ఏర్పడితే వెంటనే డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో సంప్రదించాలని సూచించారు. కుష్ఠు వ్యాధి నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో డెప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఇన్‌చార్జి హెల్త్ విజిటర్ దాసరి విజయకుమారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ఏ.రామచంద్రరావు, ప్రసాద్, బి.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.